క్లుప్తంగా

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



సిరిసిల్లటౌన్: ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి ఆర్చరీ పోటీల్లో సిరిసిల్ల విద్యార్థులు రాణించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీల్లో జిల్లా నుంచి అండర్ 14 విభాగంలో ఏ. ప్రేమ్‌కుమార్ (ప్రథమ), వంకాయల నందన్ సాయి (తృతీయ), సుచిత్ దరహాస్ (నాలుగో స్థానం), అండర్ 14 రికర్వ్ ఎస్. శ్రీయన్‌రెడ్డి (ద్వితీయ), అండర్ 17 విభాగంలో ఇండియన్ రౌండ్ పి. వివేక్ (తృతీయ) స్థానాలను సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి

ముస్తాబాద్: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు లేక అకాలవర్షాలకు రైతులు నష్టపోతున్నారని బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఎద్దండి నర్సింహారెడ్డి అన్నారు. మండలకేంద్రంలో గురువారం మాట్లాడారు. అకాలవర్షాలతో తడిసిన ధాన్యాన్ని షరతులు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రాలలో టార్పాలిన్లు ఇవ్వలేదని, సరిపడా గన్నీ సంచులు లేవన్నారు. కనీస సౌకర్యాలు లేకుండానే కేంద్రాలను ప్రారంభించిన అధికారులు చేతులు దులుపుకున్నారన్నారు. నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ఆయనవెంట తాళ్ల రాజు, సతీశ్, కంచం నర్సింలు, బాలయ్య, రామచంద్రం ఉన్నారు.

ఏఎస్పీ విచారణ

బోయినపల్లి: మండలంలోని మల్కాపూర్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపై వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి గురువారం విచారణ జరిపారు. గ్రామానికి చెందిన అంజయ్య ఈనెల 12న దుర్గామాత ఊరేగింపు అనంతరం చీరెలు వేలం వేస్తుండగా, గ్రామానికి చెందిన ప్రసాద్, పర్శరాములు, సాయి, అనిల్ కులంపేరుతో దూషించారని అంజయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారు. దీనిపై ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి సాక్షులను విచారించారు.

ఏజీపీకి సన్మానం



సన్మానిస్తున్న వట్టెంల యువకులు

వేములవాడరూరల్: వేములవాడ పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో పుప్పాల భానుకృష్ణను అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా ఇటీవల ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా ఆయనను గురువారం వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామానికి చెందిన ముష్కం శ్రీనివాస్, పలువురు గ్రామ యువకులు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు.

బాధ్యతలు స్వీకరణ

ఎల్లారెడ్డిపేట: అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా పసుల కృష్ణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. సిరిసిల్ల కోర్టులో సీనియర్ సివిల్ జడ్జి రాధికజైస్వాల్ సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. కృష్ణ మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించిన సీనియర్ న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు.


విద్యార్థులకు కంటి పరీక్షలు



కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో గురువారం విద్యార్థులకు ఉచితంగా కంటివైద్య పరీక్షలు నిర్వహించారు. పాఠశాలలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా స్థానిక అశ్విని ఆస్పత్రి కంటి వైద్యులు కార్తీక్ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి కళ్లద్దాలు అందజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ రాజిరెడ్డి, డీన్ విజయ, ప్రోగ్రామ్ ఇన్‌చార్జి ప్రశాంత్, దివ్య, పూర్ణిమ, విద్యార్థులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశం



మాట్లాడుతున్న రాములు

వీర్నపల్లి: మండలకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో గురువారం ఏఎంసీ చైర్మన్ లకావత్ రాములు నాయక్ అధ్యక్షతన మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన డైరెక్టర్లతో పలు అంశాలపై చర్చించారు. వైస్ చైర్మన్ లెంకల లక్ష్మణ్, డైరెక్టర్లు నక్క శ్రీనివాస్, పెడతానపల్లి చంద్రమౌళి, భూక్య సంతోష్, అబ్బనవేని నరేశ్, మంజుల, కల్పన, పర్లపల్లి దేవయ్య, భూక్య మదన్‌లాల్, భూక్య రాజేందర్, శ్రీనివాస్, పని నర్సింగం ఉన్నారు.

రైతును రాజు చేయడమే లక్ష్యం

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

కోనరావుపేట: రైతును రాజు చేయాలన్నదే సీఎం రేవంత్‌రెడ్డి సంకల్పమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మామిడిపెల్లి, నిజామాబాద్ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్‌తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో కొనుగోలు కేంద్రాల నిర్వహణను మహిళా సంఘాలకు అప్పజెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. త్వరలోనే రైతుభరోసా అందుతుందని తెలిపారు. 17 శాతం తేమ వచ్చాక ధాన్యం తూకం వేస్తారని, కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ఉంటాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అడిషనల్ కలెక్టర్ ఖీమ్యానాయక్ మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మొద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. డీఆర్డీవో శేషాద్రి, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ నర్సయ్య, డీపీఎం పద్మయ్య, కాంగ్రెస్ అధ్యక్షుడు ఫిరోజ్‌పాషా, ఏపీఎం రాకేశ్ పాల్గొన్నారు.



కోనరావుపేట: ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఆది శ్రీనివాస్

వేములవాడరూరల్: గత ప్రభుత్వం నిర్లక్ష్యానికి రాష్ట్రం అప్పులపాలైందని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మండలంలోని లింగంపల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశం మాట్లాడారు. పదినెలల్లో ప్రభుత్వం రూ.49618 కోట్ల రుణాలు తెచ్చిందన్నారు. గత ప్రభుత్వం తెచ్చిన అప్పులకు కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీలు, కిస్తీలు రూ.56,440 కోట్లు చెల్లించిందన్నారు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం దాదాపు రూ.7 లక్షల కోట్లు అప్పులు చేసిందని, వాటికి ప్రతినెలా చెల్లించాల్సిన వడ్డీలు, కిస్తీలే ప్రభుత్వానికి గుదిబండగా మారాయని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజాసంక్షేమ పథకాలు, కార్యక్రమాలకు భారీ మొత్తంలో నిధులు ఖర్చు చేసిందని, రూ.2లక్షల రుణమాఫీ, రైతు భరోసా, చేయూత, ఎల్పీజీ సబ్సిడీ, మహాలక్ష్మి, గృహజ్యోతి, విద్యుత్ సబ్సిడీ, బియ్యం సబ్సిడీ, ఆర్టీసీ, కల్యాణలక్ష్మి పథకాలకు రూ.54346 కోట్లు ఖర్చు చేసిందని గుర్తు చేశారు. పదేళ్లలో రాష్ట్ర ఖజానాపై మోయలేనంతగా పెరిగిన రుణభారం తగ్గించేందుకు ప్రయత్నాలు చేసిందని తెలిపారు. గత ప్రభుత్వం చేసినట్లుగా ఇష్టారాజ్యంగా అప్పుల జోలికి వెళ్లకుండా నియంత్రణ పాటించిందన్నారు. గతంతో పోలిస్తే అప్పులు తగ్గుముఖం పట్టడం శుభసూచకమన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు వకుళాభరణం శ్రీనివాస్, మాజీ ఎంపీపీ రంగు వెంకటేశంగౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రౌండి రాజు, మాజీ సర్పంచ్ సామ తిరుపతిరెడ్డి, అంజగౌడ్, నేదూరి శ్రీనివాస్, అన్నాడి ఎల్లారెడ్డి, మల్లయ్య, చెరుకు శంకర్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ

ముస్తాబాద్: వారధి ఫౌండేషన్ వార్షిక స్టూడెంట్స్ కాంపిటీషన్–2024 పోటీల్లో మండలంలోని ఆవునూర్ జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. ×కుటుంబాన్ని సంరక్షించే పనికి మహిళలకు వేతనం చెల్లించవచ్చా వివరించండి® అనే అంశంపై వ్యాసరచన రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించగా, ఎండీ బుష్రా, ఏర్పుల దేవిక, బత్తుల నిఖిల్‌సాయిలు ప్రథమ స్థానంలో నిలిచారు. అలాగే ఉపన్యాస పోటీల్లో బండి అశ్విత, గంగాడి స్నేహిత, రేగుల సాహితీ రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం సాధించారు. రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన ఒక్కో విద్యార్థికి రూ.12వేల నగదు, ప్రశంసపత్రం, ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10వేల నగదు, ప్రశంసాపత్రం అందజేస్తారని ప్రధానోపాధ్యాయుడు మద్దికుంట లక్ష్మణ్ తెలిపారు. విద్యార్థులను, గైడ్ టీచర్ ఆడెపు గణేశ్‌ను మాజీ జెడ్పీటీసీ గుండం నర్సయ్య, మాజీ సర్పంచ్ బద్ది కల్యాణి, మాజీ ఎంపీటీసీ లలిత, ఎంఈవో రాజిరెడ్డి, డీఈవో రమేశ్ అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న డీఈవో రమేశ్, ఉపాధ్యాయులు

విద్యార్థులకు అభినందన



ద్వితీయ స్థానంలో నిలిచిన కొత్తపల్లి జట్టు

గంభీరావుపేట: ఎస్‌జీఎఫ్ జిల్లాస్థాయి వాలీబాల్ పోటీల్లో మండలంలోని కొత్తపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన జట్టు అండర్ 14 విభాగంలో జిల్లాస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచింది. పాఠశాలకు చెందిన శశిధర్, సాత్విక్, రాంచరణ్‌లు పోటీల్లో ప్రతిభ చూపి ఉమ్మడి జిల్లాస్థాయికి ఎంపికైనట్లు ఎస్‌జీఎఫ్ మండల కన్వీనర్ భాను తెలిపారు. విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయులు అభినందించారు.

కనుల పండువగా శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణం

గంభీరావుపేట: మండలకేంద్రంలో శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం గురువారం కన్నుల పండువగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్చరణ మధ్య కల్యాణం నిర్వహించారు. వందలాది మంది భక్తులు కల్యాణోత్సవాన్ని తిలకించారు. భక్తులకు భక్తజన మండలి అన్నదానం చేశారు.

గరుడసేవపై ఊరేగింపు

లింగన్నపేటలో వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు వైభవోపేతంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారు గరుడసేవపై పురవీధుల్లో ఊరేగారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. శుక్రవారం స్వామివారి రథోత్సవానికి ఆలయకమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది.



కల్యాణం నిర్వహిస్తున్న పండితులు

టీజీటీ హిందీ పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలి

బోయినపల్లి: మండలకేంద్రంలోని మోడల్‌స్కూల్‌లో 6నుంచి పదో తరగతివరకు హిందీ సబ్జెక్ట్ బోధించేందుకు టీజీటీ హిందీ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎరువ రఘునాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. హిందీ పండిట్ ట్రేనింగ్‌తో పాటు టెట్ క్వాలిఫై అయినవారు అర్హులన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 19లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఇంటికి పర్మిషన్.. ఫామ్‌హౌస్ నిర్మాణం

- అధికారుల పరిశీలన కరువు
- యథేచ్ఛగా అక్రమ నిర్మాణం
- నోటీసులు జారీ

బోయినపల్లి: ఇంటి కోసం అనుమతులు తీసుకొని ఫామ్‌హౌస్ నిర్మించిన విషయం బోయినపల్లి మండలం విలాసాగర్‌లో ఆలస్యంగా వెలుగుచూసింది. లేఅవుట్ అప్రూవల్, డీటీసీపీ అనుమతులు లేకుండానే 337.33 చదరపు గజాల్లో అనుమతులు తీసుకొని దాదాపు 5 గుంటలకు పైగా స్థలంలో నిర్మాణాలు పూర్తి చేశారు. ఇది ఇటీవల అధికారులు చేపట్టిన తనిఖీల్లో బయటపడింది. అనుమతుల కోసం చేసిన దరఖాస్తుపత్రాల్లో కనీసం విలాసాగర్ గ్రామ పంచాయతీ అని రాయకపోయినా అధికారులు గమనించకుండానే పర్మిషన్ ఇచ్చేశారు. అనుమతులకు మించి నిర్మాణాలు చేపడుతున్నారని అధికారులకు గత నెల 30న ఫిర్యాదులు రావడంతో పంచాయతీ అధికారి, పంచాయతీ కార్యదర్శితో కలిసి ఈనెల 5న తనిఖీ చేశారు. అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నారంటూ పంచాయతీ కార్యదర్శి సదరు యజమానికి నోటీసులు జారీ చేశారు. అయితే ఇంతపెద్ద నిర్మాణం జరుగుతున్నా అధికారులు కనీసం పరిశీలించకపోవడంపై పలు ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై విలాసాగర్ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ రెసిడెన్షియల్ అనుమతులు తీసుకుని ఫామ్‌హస్‌తోపాటు ఎకరం విస్తీర్ణంలో ప్రహరీ నిర్మించారని, దీనిపై నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. అనుమతుల జారీలో ఎలాంటి అవకతవకలకు పాల్పడలేదని స్పష్టం చేశారు.



రిసార్ట్ స్విమ్మింగ్ పూల్ పరిసరాల్లో అధికారుల తనిఖీ

బెల్టుషాపు వేలంపై విచారణకు ఆదేశం

సాక్షి స్పందన

తంగళ్లపల్లి: రాళ్లపేటలో బెల్ట్ షాపు నిర్వహించేందుకు రూ. 66 వేలకు వేలంపాట నిర్వహించారని బుధవారం ×సాక్షి® లో ప్రచురితమైన కథనానికి గురువారం జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారి ఎస్.పంచాక్షరి స్పందించారు. బెల్ట్‌షాపు నిర్వహణ కోసం వేలం నిర్వహించడంపై సమగ్ర విచారణ జరిపి నివేదిక అందించాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ సిరిసిల్ల స్టేషన్ హౌజ్ ఆఫీసర్‌ను ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని పంచాక్షరి సాక్షికి తెలిపారు.

అంగన్‌వాడీలకు శిక్షణ

వీర్నపల్లి: మండలంలోని అంగన్‌వాడీ టీచర్లకు మొబైల్ యాప్‌పై ఒక్కరోజు శిక్షణ తరగతులను గురువారం సీడీపీవో ఉమరాణి నిర్వహించారు. ఈ యాప్‌తో గర్భిణులు, బాలింతలకు ఆహారం, తదితర వివరాలు యాప్‌లో నమోదు చేస్తారన్నారు.

సంక్షిప్త వార్తలు

● **దీపావళి కానుకగా డీఏ ప్రకటించాలి**

వేములవాడఅర్బన్: దీపావళి కానుకగా డీఏ ప్రకటించాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు మ్యాడారం హరికృష్ణ అన్నారు. వేములవాడలో ఆయన మాట్లాడుతూ డీఎస్సీ 2024ను తక్కువ కాలంలో పూర్తిచేసి అందరికీ కౌన్సెలింగ్ నిర్వహించి, అభ్యర్థులందరికీ నియామక పత్రాలు అందించడం అభినందనీయమన్నారు. అలాగే కస్తూర్బా ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ ఇవాలన్నారు. 317 జీవో బాధితులకు స్థానికత ఆధారంగా బదిలీలు నిర్వహించాలన్నారు. కార్యదర్శి హరేందర్ రెడ్డి, సత్యనారాయణ, శిరోమణి, వెంకటరమణ, సరోజ, రమేశ్, సత్యం తదితరులు ఉన్నారు.

● **అధిక వడ్డీలు వసూలు చేయొద్దు**

తంగళ్లపల్లి: ప్రజల నుంచి అధిక వడ్డీలు వసూలు చేయవద్దని రూరల్ సీఐ మొగిలి, తంగళ్లపల్లి ఎస్సై రాంమోహన్ అన్నారు. తంగళ్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో గురువారం మైక్రో ఫైనాన్స్ బ్యాంకుల మేనేజర్లతో సమావేశం నిర్వహించారు. లోన్లు తీసుకున్న వారిని వేధింపులకు గురిచేయొద్దన్నారు. లోన్లు తీసుకుంటే వారికి కొంత సమయం ఇవ్వాలన్నారు. ఎవరైన లోన్లు తీసుకున్న వారిని వేధింపులకు గురిచేస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

● **ఐదుగురిపై కేసు**

సిరిసిల్ల క్రైం : నకిలీ ఇన్‌స్టాగ్రాం ఐడీలు ఏర్పాటు చేసి వేధింపులకు పాల్పడుతున్న ఐదుగురుపై కేసు నమోదు చేసినట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. మహిళలు, విద్యార్థినుల పట్ల వేధింపులకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఫిర్యాదు చేసినవారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

● **గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం**

సిరిసిల్ల క్రైం: పట్టణంలోని మానేరు కరకట్ట వద్ద గుర్తు తెలియని మృతదేహం లభ్యమైనట్లు సిరిసిల్ల టౌన్ పోలీసులు గురువారం తెలిపారు. మృతుడి వయసు 40 నుంచి 45 ఏళ్ల వరకు ఉంటుందని, మృతదేహాన్ని సిరిసిల్ల ప్రభుత్వ ఆస్పత్రిలోని మార్చురీలో ఉంచినట్లు చెప్పారు. వివరాల కోసం సిరిసిల్ల టౌన్ పోలీస్‌స్టేషన్లో సంప్రదించాలన్నారు.

● **ఆలయ నిర్మాణానికి విరాళం**

తంగళ్లపల్లి: మండలంలోని కస్బెకట్కూర్ గ్రామ పరిధి చింతలపల్లిలో నిర్మిస్తున్న పోచమ్మ ఆలయానికి సెస్ చైర్మన్ చిక్కాల రామారావు గురువారం రూ.50 వేలు విరాళం అందజేశారు. బీఆర్ఎస్వీ జిల్లా నాయకులు ప్రశాంత్ యాదవ్, శేఖర్, మామిండ్ల మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

● **పిడుగుపాటుతో గేదె మృతి**

తంగళ్లపల్లి: మండలంలోని అంకుషాపూర్‌లో మిరుదొడ్డి రవి అనే రైతుకు చెందిన గేదె పిడుగుపాటుతో గురువారం మృతిచెందింది. బాధిత రైతును ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

● **లారీ, కారు ఢీ.. తప్పిన ప్రమాదం**

సిరిసిల్ల అర్బన్: లారీ, కారు ఢీకొన్న ఘటన గురువారం రగుడు బైపాస్ రోడ్డుపై చోటుచేసుకుంది. స్థానికులు వివరాల ప్రకారం.. కోనరావుపే ట మండలం కొలనూరు నుంచి చంద్రంపేట వైపు వస్తున్న కారు, కామారెడ్డి నుంచి కలెక్టర్ కార్యాలయం వెళ్తున్న లారీ రగుడు బైపాస్‌పై ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కారు ముందుభాగం దెబ్బతినగా ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు.

● **పత్తికి మద్దతు ధర ప్రకటించాలి**

బోయినపల్లి: ప్రభుత్వం పత్తి పంట క్వింటాల్‌కు రూ.7,500 మద్దతు ధర చెల్లించి, సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరుతూ మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు. మండల సీపీఎం కన్వీనర్ గురజాల శ్రీధర్ మాట్లాడుతూ గ్రామాల్లో లైసెన్స్ లేని పత్తి వ్యాపారులు తక్కువ ధరలకు పత్తి కొనుగోళ్లు చేస్తూ రైతులను నిండా ముంచుతున్నారన్నారు. ప్రభుత్వం పత్తి రైతులను ఆదుకోవాలని కోరారు. రైతుసంఘం అధ్యక్షుడు రామంచ అశోక్, రాజలింగం, రైతులు చింత లింబాద్రి, సింగిరెడ్డి మోహన్, రాజనర్సు, బొజ్జ శ్రీను, ఎడపెల్లి బాబు తదితరులు ఉన్నారు.

● **ఆలయ గోపురం ప్రారంభం**

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని శ్రీ లక్ష్మీ కేశవ పెరమాండ్ల ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే నిర్మాణం పూర్తి చేసుకున్న ఆలయ గోపురాన్ని గురువారం ఆలయ కమిటీ చైర్మన్ పారిపల్లి రాంరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, రైటర్ గుండాడి వెంకట్ రెడ్డి, వంగ శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● **పీఆర్‌టీయూతోనే సమస్యల పరిష్కారం**

చందుర్తి: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం నాయకులతోనే సాధ్యమవుతోందని పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల కిషన్ అన్నారు. సనుగుల జెడ్పీ సెకండరీ పాఠశాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాన్ని పీఆర్‌టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఉపాధ్యాయుడు ఓటు నమోదు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు పుప్పాల శ్రీనివాస్ చారి, ప్రధాన కార్యదర్శి కొడగంటి తిరుపతి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ, రాష్ట్ర, జిల్లా అసోషియేట్ అధ్యక్షుడు మల్లారెడ్డి, మాడిశెట్టి మహేశ్, జువ్వాడి అనిల్‌రావు, ఆడెపు గోవర్ధన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● **రైతులకు అండగా ప్రభుత్వం**

ముస్తాబాద్: అకాలవర్షాలతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని గురువారం కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. అకాలవర్షాలతో మండలంలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో ధా న్యం తడిసిందని, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేస్తుందని రైతులకు హామీఇచ్చారు. ఇప్పటికే అధికారులతో మాట్లాడినట్లు తెలిపారు. ఏఎంసీ నుంచి రైతులకు టార్పాలిన్లు అందిస్తున్నట్లు చెప్పారు. నాయకులు నర్సింలు, శ్రీనివాస్, మహేశ్‌రెడ్డి, తదితరులున్నారు.

● **అయ్యప్ప ఆలయంలో పూజలు**

ఇల్లంతకుంట : మండలకేంద్రంలోని అయ్యప్ప ఆలయంలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో గురువారం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రచార సమితి జాతీయ అధ్యక్షులు రాజు దేశ్ పాండే మాట్లాడారు. సాయంత్రం అయ్యప్ప దేవాలయంలో మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు.



ముస్తాబాద్: మండల పరిషత్‌లో వైకుంఠ రథం ఆరునెలలుగా మూలకు పడింది. మండలంలో ఎవరైన మృతిచెందితే అంతిమయాత్రకు వైకుంఠ రథాన్ని తీసుకెళ్తారు. ఆరు నెలలుగా రిపేరులో ఉండగా ఎవరూ పట్టించుకోవడం లేదు. వాహనాన్ని కనీస నిర్వహణ మరిచిపోవడంతో అది మూలనపడిందని పేర్కొన్నారు. మరమ్మతు చేయించేవారు లేక మృతుల బంధువులు ఇబ్బంది పడుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
ఎంపీడీవో, రాజేందర్, సెల్‌నెంబర్ 99899 30730

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9440243048, 9705346626

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

వేములవాడఅర్బన్: నియోజకవర్గ పరిధిలోని రోడ్లు, వంతెన నిర్మాణాలకు రూ.15 కోట్లు మంజూరైనట్లు వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ మండలం మారుపాకలో ఎస్సీకాలనీ నుంచి రాజనగర్ వరకు రోడ్డు నిర్మాణానికి రూ.35లక్షలు, కోనరావుపేట మండలం పల్లిమక్తలో రూ. కోటి 65 లక్షలు, కొలనూరు నుంచి రామన్నపేటలోని రోడ్డు, బ్రిడ్జి నిర్మాణానికి రూ. కోటి 90 లక్షలు, సుద్దాల క్రాస్ రోడ్డు నుంచి మంగళ్లపల్లికి బీటీరోడ్డు నిర్మాణానికి రూ.కోటి 30 లక్షలు, మల్కపేటలో ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి రామాలయం వరకు సీసీరోడ్డు నిర్మాణానికి రూ.90 లక్షలు, చందుర్తి మండలం సనుగుల నుంచి (గంగిరెద్దుల కాలనీ) మాకుల ఎల్లమ్మ వరకు రోడ్డు నిర్మాణానికి రూ.కోటి, మూడపల్లిలో ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి హైస్కూల్ వరకు స్లాబ్–కల్వర్టు నిర్మాణానికి రూ.80 లక్షలు. రుద్రంగి మండలకేంద్రంలోని రామకృష్ణపూర్ వద్ద కల్వర్టు నిర్మాణానికి రూ. 62 లక్షలు, అంబేద్కర్ చౌరస్తా నుంచి హనుమాన్ టెంపుల్ మీదుగా ఇంద్రచౌక్ వరకు రోడ్డు నిర్మాణం కోసం రూ. కోటి 50 లక్షలు. మేడిపల్లి మండలం పోరుమల్ల నుంచి అయోధ్య వరకు రోడ్డు నిర్మాణం కోసం రూ. 2 కోట్లు, కొండాపూర్‌లో శ్రీ సీతారామస్వామి ఆలయ ఆవరణలో సీసీరోడ్డు నిర్మాణానికి రూ.83 లక్షలు, కథలాపూర్ మండలం దులూరు నుంచి తక్కలపల్లిలోని మహాలక్ష్మి దేవాలయం మధ్యలో వంతెన నిర్మాణానికి రూ.85లక్షలు, కోరుట్ల – వేములవాడ ప్రధాన రహదారి నుంచి మోడల్ స్కూల్ వరకు రోడ్డు నిర్మాణానికి రూ.కోటి 30లక్షలు నిధులు మంజూరయ్యాయని ప్రభుత్వ విప్ తెలిపారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

తంగళ్లపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో గురువారం సిరిసిల్ల సింగిల్‌విండో ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగిల్‌విండో చైర్మన్ బండి దేవదాస్ గౌడ్, సిరిసిల్ల ఏఎంసీ చైర్ పర్సన్ వెలుముల స్వరూప మాట్లాడుతూ ఓబులాపూర్, గండిలచ్చపేట గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలన్నారను. తహసీల్దార్ జయంత్ కుమార్, ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, డైరెక్టర్లు కొమ్మెట పర్శయ్య, బండి దేవేందర్ యాదవ్, గడీల సురేశ్, శనిగరం లక్ష్మీ, ఏఎంసీ డైరెక్టర్లు పొన్నాల పరుశరాములు, అరెపల్లి బాలు, దుబాల వెంకటేశం, అనుముల శైలజ, గుగ్గిళ్ల రాములు, ఆడెపు జగన్, నక్క నర్సయ్య, రైతులు పాల్గొన్నారు.



తంగళ్లపల్లి: ఓబులాపూర్‌లో మాట్లాడుతున్న నాయకులు

కోనరావుపేట: మండలంలోని నిమ్మపల్లి, భుక్యారెడ్డి తండా, గొల్లపల్లి (వట్టిమల్ల), అజ్మీరాతండా, సేవాలాల్‌తండా ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను డీఆర్డీవో శేషాద్రి గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపీఎం రాకేశ్, సీసీలు, రైతులు పాల్గొన్నారు.

సన్మానం



సిరిసిల్ల: ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను సిరిసిల్ల ట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు పాటి రాజుకుమార్ ఆధ్వర్యంలో సన్మానించారు. జిల్లా కేంద్రంలో గురువారం నిర్వహించిన శ్రీవేంకటేశ్వరస్వామి రథోత్సవానికి హాజరైన విప్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, సన్మానించారు.

స్వచ్ఛదనం -పచ్చదనంపై కళాజాత



అవగాహన కల్పిస్తున్న కళాకారులు

కోనరావుపేట: మండలంలోని నిమ్మపల్లిలో తెలంగాణ సాంస్కృతిక సారథి పాత్తూరి రాజు ఆధ్వర్యంలో కళాజాత నిర్వహించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పరిసరాల శుభ్రత, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. స్వచ్ఛదనం- పచ్చదనంపై ప్రజలకు పాటల ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సాంస్కృతిక సారథి వేములవా డ టీం లీడర్ పాత్తూరి రాజు, కళా కారులు గడ్డం దేవ య్య,సంజీవ్, ఝాన్సీ, లావణ్య శ్రీలత శిరీష, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి మహర్షి జయంతి



వేములవాడఅర్బన్: మున్సిపల్ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాల వేసిన అధికారులు

సిరిసిల్లటౌన్/సిరిసిల్ల క్రైం/వేములవాడఅర్బన్/గంభీరావుపేట/తంగళ్లపల్లి: సిరిసిల్ల మున్సిపల్ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి చైర్‌పర్సన్ జిందం కళ పూలమాల వేసి మాట్లాడారు. మున్సిపల్ కమిషనర్ మీర్జా ఫసహత్ అలీబేగ్, కౌన్సిలర్లు బొల్గం నాగరాజుగౌడ్, పాతూరి రాజిరెడ్డి, గెంట్యాల శ్రీనివాస్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని సర్దాపూర్ 17వ బెటాలియన్‌లో వాల్మీకి చిత్రపటానికి అసిస్టెంట్ కమాండెంట్ సిహెచ్. సాంబశివరావు పూలమాలవేశారు. గంభీరావుపేట మండలకేంద్రంలో వాల్మీకి బోయ సంఘం ఆధ్వర్యంలో, వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో, తంగళ్లపల్లి మండలంలోని జిల్లెల్లలో గురువారం వాల్మీకి జయంతిని బోయ వాల్మీకి గ్రామశాఖ అధ్యక్షుడు మొట్ల భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేశారు.